


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## నిజామాబాద్ కామారెడ్డి
శనివారం 30 నవంబర్ 2024 5 పేజీలు




## ధాన్యం సేకరణకు రైతులకు
# 254 కోట్లు త్వరలో చెల్లింపు

- మే వరకు మాధవ నగర్ ఆర్ఓబి పూర్తి
- నిజామాబాదు జిల్లాలో సన్నాలకు బోనస్ 73 కోట్లు చెల్లింపులు
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

జిల్లా రైతంగానికి ధాన్యం సేకరణ ద్వారా చెల్లించాల్సిన 254 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రైతులకు చెల్లించాల్సిన నిధులకు ఏమాత్రం కొరతలేదని అందుబాటులో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. శుక్రవారం జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణలో రైతులకు చెల్లించాల్సిన 254 కోట్లు రైతులకు జమ చేయడంలో ఆలస్యం కావడంతో సంబంధిత అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు జమ చేయడంలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలో ఆఖరి వరుసలో ఉందని వెల్లడించారు. వెంటనే చెల్లింపులు (మిగతా 2లో)




# దీక్షా దివస్



## కేసీఆర్ పోరాటంతోనే
# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే రేవంతరెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి లకు పదవులు
- కామారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**సూర్య, కామారెడ్డి**

కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే రేవంత్ రెడ్డి బండి సంజయ్ కిషన్ రెడ్డిలకు పదవులు వచ్చాయని కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ ఇంచార్జ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య గార్డెన్ లో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదన్నారు. గతంలో ఎన్నోసార్లు తెలంగాణ కోసం ఉద్యమించి ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ రాష్ట్రం లేదన్నారు. కేంద్రంలో అన్ని రాష్ట్రాల పార్టీల నేతలకు ఒక్క త్రాటిపైకి తీసుకువచ్చి కెసిఆర్ సచుడు (మిగతా 2లో)

## త్రిలింగ రామేశ్వర ఆలయ
# అభివృద్ధికి కృషి చేస్తా

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య నాగిరెడ్డి పేట్**

మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయానికి రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించి (మిగతా 2లో)



## కామారెడ్డి జిల్లాలో విద్యార్థుల భోజనంలో
# బియ్యం పురుగులు

- గత కొద్ది రోజులుగా పురుగుల భోజనాన్ని పెడుతున్నారని విద్యార్థులు ఆరోపణ
- కామారెడ్డి జిల్లాలో విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు



**సూర్య కామారెడ్డి**

నాణ్యత లోపించిన బియ్యాన్ని వండి విద్యార్థులకు పెట్టడంతో విద్యార్థులు మృతి చెందుతున్న సంఘటనల నుంచి మేలుకొనకముందే కామారెడ్డి జిల్లాలో నీ రామారెడ్డి మండల కేంద్రంలో బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం వండడంతో అన్నంలో పురుగులు దర్శనమిచ్చాయి. ఈ విషయాన్ని విద్యార్థులు తల్లిదండ్రులకు తెల్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు రామారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను నిలదీశారు. బియ్యంలో పురుగులు ఉన్న వండి పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ నుంచి బియ్యం వస్తాయని ఉపాధ్యాయులు నచ్చజెప్పి ప్రయత్నం చేసిన ఒకవైపు విద్యార్థులు అనారోగ్యానికి గురై మృతి చెందుతున్న సంఘటనలు (మిగతా 2లో)

## సి.ఎం.ఆర్. కోసం రైస్ మిల్లర్లు
# బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య, కామారెడ్డి బ్యూరో

2లో



# ధాన్యం సేకరణకు రైతులకు 254 కోట్లు త్వరలో చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాల సేకరించిన సన్న రకాల ధాన్యానికి 73 కోట్లు చెల్లించడం జరిగిందని వెల్లడించారు. పేదలందరికీ సన్న బియ్యం అందించడానికే రైతులకు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులు 80శాతం సంగా రకం వారి ధాన్యం పండించారని, అదేవిధంగా కాళేశ్వరం మోటార్లను వాడకుం డానే రాష్ట్రంలో 1.87 కోట్ల ఎకరాల వరి ధాన్యం రైతాంగం పండించిందని తెలిపారు. నిజామాబాద్ మాధవ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి మే 2025 వరకు పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. కాంట్రాక్టర్ చెల్లించాల్సిన 10 కోట్లు వెంటనే చెల్లింపులు జరుగుతాయని స్పష్టం చేశారు. మే మాసంలో బ్రిడ్జి ప్రారంభం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో పాడైన రోడ్లన్నీ వెంటనే మరమ్మతులు చేయడం జరుగుతుందని మంత్రి ప్రకటించారు. పసుపు బోర్డు ఏర్పాటును ప్రకటించిన ప్రధానమంత్రి ఇప్పటివరకు స్పందన లేదని మంత్రి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. త్వరలో ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రిని కలిసి పసుపు బోర్డు ఏర్పాటుపై మాట్లాడుతానని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 21వ ప్యాకేజీ పనులు ప్రారంభిస్తామని, కాంట్రాక్టర్ సిద్ధంగా లేనియెడల రిటెండర్ చేయడం జరుగుతుందని మంత్రి వెంకటరెడ్డి తెలిపారు. 21వ ప్యాకేజీ పనులు పూర్తయితే నియోజకవర్గం లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న అన్ని రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందని, అదేవిధంగా పెండింగ్లో ఉన్న అటవీ శాఖ నుండి త్వరలో అనుమతులను తీసుకువస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న నేషనల్ హైవే రోడ్ల పనులు వేగవంతంగా జరిగడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు. అంతకుముందు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో 10 రోజులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో విద్యార్థుల భోజనంలో బియ్యం పురుగులు

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్న ఉపాధ్యాయులు స్పందించడం ఎందుకు లేదని ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. గత కొన్ని రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని ఉపాధ్యాయులకు చెప్పిన పట్టించుకోలేదని విద్యార్థినీలు ఆరోపించారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పాఠశాలకు వచ్చి పరిశీలించారు. పురుగులతో కూడిన ఉన్న బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ కి తిరిగి పంపించారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు అన్నం వండే ముందు బియ్యాన్ని పరిశీలించాలని మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఉపాధ్యాయులపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి ని ఈ సంఘటనపై సంజాయిషి కోరినట్లు తెలిసింది. పురుగుల అన్నం విద్యార్థులకు వడ్డించిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి నచ్చచెప్పారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

# కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో కెసిఆర్ దీక్ష చేపట్టడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చే సమయంలో కూడా ఎన్నో రకాల అడ్డంకులు సమస్యలు ఉత్పన్నమైన కేసిఆర్ అందరిని ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని తెప్పించారన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ కోసం అదాని నుంచి తీసుకున్న రూపాయలు 100 కోట్ల విరాళం ప్రభుత్వం తిరిగి పంపించిం దని పేర్కొన్నారు. విద్యార్థులకు సరైన భోజనం అందించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం 700 గురుకులాలను కేటీఆర్ వెళ్లే ఇబ్బంది అవుతు ఒదని ఊహించి ముందుగానే మంత్రులను కలెక్టర్ ను పరిశీలకులను పంపిస్తున్నాను పంపిస్తున్నారని అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి సుదీర్ఘకాలం అనుభవించి ఇప్పుడు ద్రోహం చేస్తూ పార్టీ మారారని ప్రవీణ్ కుమార్ ఇలాంటి వారిని తరిమి కొట్టాలన్నారు. దీక్ష దివస్ కు వెళ్లకుండా ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన అధికార పార్టీ నాయకులను ఎదురించి బాన్సు వాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ 45 కార్లలో ర్యాలీ గా రావడం



అభినందనీయమన్నారు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన బెదరవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ నాయకులకు కనబడటం లేదా అని ప్రశ్నించారు ప్రపంచం లోనే ఎత్తైన ప్రదేశానికి కాళేశ్వరం ద్వారా సాగు నీరు అందించి దేశంలోనే వరి ధాన్యాన్ని పండిం చడంలో తెలంగాణ రాష్ట్ర మొదటి స్థానంలోకి తీసుకువచ్చిన కెసిఆర్ కు ఘనత కాంగ్రెస్ దద్దమ్మలను కనబడటం లేదా అని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల కింద 420 హామీలు ఇచ్చారని వారు 420 లు గాని మిగిలిపోతారని విషయం ముందుగానే గ్రహించాలని ఎద్దేవా చేశారు. మార్పు మార్పు అంటూ ప్రజలను మోసం చేశారని రైతులను రుణమాఫీ రైతు భరోసా లేకుండా చేశారని రైతులు కాంగ్రెస్ పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఇంతవరకు 40 శాతం రుణమాఫీ చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి డంకాలు కొడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ తెలంగాణకు శని లాగా కాంగ్రెస్ పార్టీతయారు అయిందని అన్నారు. ఎన్నికల్లో బూటకపు ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టారని ఏడాది కాలం పాటు వారి రంగు బయటపడిందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే పరిస్థితి ఆసన్నమైందిఅని అన్నారు.టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు అధైర్యప డవద్దని వారికి అండగా మేము ఉంటామని మరోసారిభరోసా ఇచ్చారు. దీక్ష దివస్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలిమెట్టుగా ఆయన వివరించారు. జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుఎం కె ముజీబుద్దీన్,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాఫెద ార్ శోభా వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, నాయకులు సుమిత్రానంద్,జుకంటీ ప్రభాకర్ రెడ్డి, ఎంజి వేణుగోపాల్ గౌడ్, మాజీ జెడ్పిటీసిలు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపిటీసీలు సర్పంచులు మండలాల నాయకులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. కోసం రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు సమర్పించాలి

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ప్రస్తుత 2024-25 సంవత్సరం సి.ఎం.ఆర్. కోసం రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం సి.ఎం.ఆర్. కోసం మిల్లుల యజమానులు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు వెంటనే సమర్పించాలని తెలిపారు. ఈ సంవత్సరం ధాన్యం కేటాయింపులు జరుగుతున్న దృష్ట్యా మిల్లర్లు గ్యారంటీ లను, అగ్రిమెంట్లు అందజేయాలని తెలిపారు. గత 2021-22, 2022-23 సంవత్సరాలకు సంబంధించిన పెండింగులో ఉన్న సి.ఎం.ఆర్. వెంటనే సరఫరా చేయాలనీ లేనిచో డిఫాల్ట్ అయిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

**సూర్య- బిక్కనూర్**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సెంటర్ ఫర్ గ్రీన్ రివాల్యుయేషన్ చైర్ పర్సన్ లీలా కృష్ణారెడ్డి చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా తల్లి వృక్షం పూజ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున మొక్కలను నాటాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్,మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి,పిడి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# త్రిలింగ రామేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లారెడ్డి శాసనసభ్యుడు మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తాండూరు త్రిలింగేశ్వరాలయం వద్ద జరిగిన మహా రుద్రహోమం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహా రుద్రాభిషేకం కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా నది శివారు ప్రాంతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన శివాలయం అభివృద్ధి కోసం రాష్ట్ర దేవదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని లేఖ రాసినట్లు తెలిపారు. త్రిలింగ రామేశ్వరాలయం వద్దకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను తీసుకొస్తానని ఆయన తెలిపారు. ఆలయ పునరుద్ధరణ కోసం ఆలయాన్ని కెమికల్ వాష్ చేసేందుకు దాతల నుండి 7 లక్షల రూపాయల విరాళాలు సేకరించడం జరిగిందని, ఆలయాన్ని తళ తళా మెరిసేలా చేసి లక్ష మంది భక్తులతో శివరాత్రి ఉత్సవాలు జరిగేలా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఆలయం వద్దకు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం, 5 లక్షల రూపాయలతో వాష్ రూముల నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, నాగిరెడ్డిపేట్ ఎంపీడీవో ప్రభాకర్ చారి, నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కుడుముల సత్యం, త్రిలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్ము దత్తు, ఆలయ కమిటీ సభ్యులు, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రాన్ని కుష్టు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి దివ్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధి లక్షణాలు నివారణపై శిక్షణ ఇచ్చారు. డిసెంబర్ రెండవ తేదీ నుంచి ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలని చెప్పారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి చర్మంపై ఎలాంటి మచ్చలు ఉన్న పరీక్షించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాల్సిందిగా చెప్పారు. కుష్టి వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాలని, కుష్టు వ్యాధి వంశపారంపర్యంగాను, రాదని మైకో బాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వచ్చే అతి సామాన్య వ్యాధి అని, కుష్టు వ్యాధిని మొదటి దశలో గుర్తిస్తే చికిత్స సులభంగా చేయచ్చని, ఈ చికిత్సకు మచ్చలను బట్టి ఆరు నెలలు 9 నెలలు చికిత్స ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. మచ్చలు ఎరుపు లేదా రాగి రంగులో ఉండి స్పర్శ నొప్పి ఉండదని,ఇది దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావచ్చని ఎవరికైనా రావచ్చని లింగ బేధం లేదని, ఈ వ్యాధి శరీరంలోనికి ప్రవేశించిన తర్వాత లక్షణాలు బయటపడడానికి మూడు సంవత్సరాల వరకు సమయం తీసుకుంటుందని, వ్యాధి వలన అంగవైకల్యం ఏర్పడితే శస్త్ర చికిత్స ద్వారా సరి చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దీక్ష దివస్ సభకు కు బయలుదేరిన 12వ వార్డ్ బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కామారెడ్డి**



శుక్రవారం దీక్షా దివాస్ ను పురస్కరించుకొని కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో నుండి సత్యా గార్డెన్ కు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి గారు మరియు 35వ వార్డ్ పోలీస్ కృష్ణాజీరావు గారు మరియు మాజీ మ,రై,స,స అధ్యక్షులు శ్రీ నిట్టు లింగారావు గారు మరియు సీనియర్ నాయకులు పెద్దోళ్ల శశిధర్ రావు మరియు నీలం రాజలింగం గారు మరియు బాలకిషన్ మరియు సత్యవ్వ మరియు బాలస్వామి, నరేష్, బాను, సత్యం, చెట్కూరి రవి, మరియు గణేష్ , తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

## -సన్న రకం వడ్లకు 5 వందల బోనస్ రైతుల ఖాతాలో జమ

## -ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిల చిత్రపటాలకు పాలాభిషేకం

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్

**సూర్య, లింగంపేట్**



రైతుల సంక్షేమ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని లింగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నార గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏడాది పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు పాలాభిషేకం చేశారు.సన్న రకం వడ్లకు 5 వందల రూపాయల బోనస్ రైతులకు ఖాతాలో జమ చేస్తున్న సందర్భంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్,ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్,ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని కొనియాడారు. అనంతరం మండల కేంద్రంలోని సూరయ్యపల్లి తండా,అన్నారెడ్డిపల్లి, నల్లమడుగు ,గ్రామాల సిఎంఆర్ఎఫ్ బాధితులకు ఇంటింటికి వెళ్లి 92 వేల రూపాయల చెక్కును వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, మండల సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, పరుమల్ల సాయికుమార్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, లింగంపేట్ సొసైటీ వైస్ చైర్మన్ మాకల రాములు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, ఎల్లారెడ్డి వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫూల్ సింగ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం, దూరిచెట్టి అశోక్,కౌడ రవి,జక్సాని రవి, షాదుల్లా,ఖయ్యూం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 500 బోనస్ రావడంతో రైతుల్లో ఆనందోత్సవం

**సూర్య రెంజల్**



రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న 500 బోనస్ రావడంతో రైతు కుటుంబాలలో ఆనందోత్సవం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. రెంజల్ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సగ్గు వెంకటి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీమంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ, కేకును కట్ చేసి పంచిపెట్టి సంబరాలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు రైతులకు రుణమాఫీ తో పాటు వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు,500 రూపాయలు బోనస్ ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు 500 బోనస్ అందజేసిన సందర్భంగా మండలంలోని రైతులు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కూడా 2 లక్షల రుణమాఫీ తో పాటు,రైతు భరోసా మరియు మహిళలకు గృహలక్ష్మి, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలను కూడా అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు సాయిబాబాగౌడ్, జావిదొద్దీన్, ఇంద్రారెడ్డి, ఎంఎల్ రాజు, హాజీ ఖాన్, పోచయ్య,వేణు, కృష్ణ, అనిల్,సల్మాన్, శివ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

## రైతు పండగ ఘనంగా నిర్వహణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆరుగొండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు పండగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రైతు పండగ ప్రత్యేకంగా రైతుల కోసం, వారి శ్రమకు గౌరవ సూచకంగా ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కంది శివారాములు అధ్యక్షత వహించారు.అధ్యక్షులు కంది శివారాములు మాట్లాడుతూ, "రైతుల శ్రమతోనే మన దేశం అభివృద్ధి చెందుతోంది. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న రుణమాఫీ నిర్ణయం కారణంగా, రైతుల మధ్య ఆనందం వెల్లివిరుస్తోంది. ఇది ఒక సానుకూలమైన చర్య. అలాగే, వరి ధాన్యాన్ని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఆర్థిక భద్రత లభించింది. మా సంఘం పరిధిలోని అన్ని గ్రామాల్లోని రైతుల నుంచి సుమారు 70,000 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశాం. ఇది రైతుల శ్రమకు గౌరవం తెలపడం మాత్రమే కాదు, వారి కృషికి సరైన విలువను ఇవ్వడం కూడా," అని అన్నారు.ఈ సందర్భంగా కంది శివారాములు , రైతులు సమర్థవంతంగా సాగు పద్ధతులను అనుసరించి, నాణ్యమైన పంటల దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులురైతు పండగలో సంఘ డైరెక్టర్లు తోట మధుకర్, బండారి చిన్న సాయిలు, ధరిపల్లి దుర్గరెడ్డి, సీఈఓ సాయిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "రైతులు రైతు సంఘాలతో కలిసి పనిచేస్తూ, మరింత ప్రయోజనాలను పొందగలుగుతారు. సహకార సంఘాలు, రైతుల శ్రమను గుర్తించి వారి కోసం ఎన్నో మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తాయి. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మద్దతుగా నిలబడడమే లక్ష్యం" అని చెప్పారు.

## కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ సబ్ స్టేషన్‌లో అదనపు 5 MVAపవర్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

**- ఎస్ఈ శ్రవణ్ కుమార్**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని మరింతగా పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, IAS మంజూరు చేసిన 5 MVA పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను, కామారెడ్డి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ నీల శ్రవణ్ కుమార్ శుక్రవారం రోజున అధికారికంగా వినియోగంలోకి తీసుకువచ్చారు.ఈ ప్రాజెక్టు కోసం 80 లక్షల రూపాయలు వ్యయం చేయడం జరిగింది.ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలు ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా జయశంకర్ కాలనీ, గుమస్తా కాలనీ, కలెక్టర్ ఆఫీస్, మరియు అడ్లూరు ప్రాంత రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందుబాటులో ఉంటుంది.సిరిసిల్ల రోడ్ సబ్ స్టేషన్‌లో సమస్యలు ఏర్పడినపుడు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించగలదు.వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే తీరుస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తుంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టెక్నికల్ ప్రభాకర్ , DE MRT నాగరాజు కిరణ్ చైతన్య , , జయరాజ్ , శ్రీనివాస,హనుమంత్ రెడ్డి , ఇతర విభాగాల విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ మాట్లాడుతూఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌తో కామారెడ్డి ప్రాంతంలోని వినియోగదారులు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలను పొందగలరు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా తెలియజే యగలరు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి, విద్యుత్ శాఖకు సహకరించాలని వినియోగ దారులనుకోరారు.



## న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన మోహన్ నాయక్ సన్మానం

**సూర్య కమ్మర్పల్లి**



కమ్మర్పల్లి మండలం హాసకొత్తూర్ గ్రామానికి చెందిన భూక్యా మోహన్ నాయక్ ఇటీవల ఆర్మూర్ కోర్టులో న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తనతో చదువుకున్న పదవ తరగతి స్నేహితులు 2001 బ్యాచ్ అతనిని శాలువాతో సన్మానించారు. గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు, నిరు పేదలకు అపదాలో మీ వద్దకు వచ్చినప్పుడు ఎలాంటి డబ్బు ఆశించకుండా ఉచిత న్యాయ సేవ చెయ్యాలని ఈ సందర్భంగా తన తోటి స్నేహితులు అతనికీ మంచి సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రులు పడిగేలా ప్రవీణ్,ఉట్నూర్ నరేష్, చిటికెసి నవీన్,దేవి సత్యనారాయణ,సుమన్, రవి, మునీర్, రాజు, సునీల్ గౌడ్, అర్జున్ ఇతర మిత్రులు అందరు పాల్గొన్నారు..

## గణితంలో ప్రతిభను వెలికితీయడానికి పరీక్ష నిర్వహణ

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణా గణిత ఫోరం ఆద్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత ప్రతిభా పరీక నిర్వహించడం జరిగిందనీ.స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీ వడ్డె వెంకటేశ్వర రావ్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో మండలం లోని 15 పాఠశాలల్లో చదివే 10 వ తరగతికి చెందిన 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు,,వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడం, సమస్యల సాధన వారి వేగాన్నీ, ఖచ్చితత్వాన్ని అంచనా వేయడం కోసం రామానుజని జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా ఈ పతిభ పరీక్షల ను నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమం గణిత ఫోరం బాధ్యులు ఎన్ మాదయ్య, ఏ సాయిలు, పి ,సిద్ది రామగేడ్, పి శ్రీనివాస్, యం. కృష్ణమూర్తి ,తో పాటు గణిత తదితర ఉపాధ్యాయులు పాల్గన్నారు.

## రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**- ఎల్లారెడ్డి ఏడిఏ రత్నం**

**సూర్య నాగిరెడ్డిపేట**



రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎల్లారెడ్డి ఏడిఏ రత్నం హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు ఫర్టిలైజర్ దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ తో కలిసి తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా దుకాణాలలో రిజిస్టర్లను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ధాన్యాన్ని విక్రయించి రసీదులు తప్పకుండా అందజేయాలన్నారు. కల్తీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత దుకాణ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

## దేశాయిబీడీ కంపెనీని నిర్బంధించిన సిఐటియు బీడీ కార్మికులు

**సూర్య కామారెడ్డి**



శుక్రవారం రోజున ఫరీద్ పేట్ దేశయి బీడీ కంపెనీలో మేనేజ్మెంట్ ,టేకదారులు బీడీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని మాట ఇచ్చి కార్మికులను అందర్నీ పార్దిపెట్ సెంటర్కు రమ్మన్నారు కార్మికులందరూ వచ్చిన తర్వాత టేకదారులు మరియు యాజమాన్యం ముఖం చాటేసి రాకుండా ఎగొట్టారు దాంతో కార్మికులు కోపో దృక్తులైన కార్మికులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆఫీసు ముట్టడించడం జరిగింది దీంతో యజమాన్యం దిగివచ్చి రేపటినుండి 2000 బీడీలు తీసుకోవడం బంద్ చేస్తామని అలాగే అగ్రిమెంట్ పేపరు ప్రతి బ్రాంచ్లో టే కదారులతో వ్రాసి కార్మికులకు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ ఒప్పందం మీడియా మిత్రులు పోలీస్ అధికారులు గ్రామ పెద్దలు యూనియన్ నాయకుల మరియు కార్మికుల సమక్షంలో ఒప్పుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ బి డి అండ్ సి గారి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ మరియు జిల్లా కోశాధికారి సత్యం,జిల్లా నాయకులు శ్రీహరి, నాయ కులు భాగ్యమ్మ, మంజుల, రాణి ,మంజుల, జ్యోతి, లక్ష్మి, కళావతి,శ్రీలత, మమత తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికులకు 12000 జీవన భృతిని అమలు చేయాలి

**సూర్య రెంజల్**



రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులకు 12000 రూపాయల జీవన భృతిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపికేఎంఎస్) రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను చేపట్టి తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యవసాయ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కరువై వలస వెళుతున్న వైనం నెలకొన్నదని, పూట గడవని పరిస్థితి ఉందని,వ్యవసాయ రంగంలో యాంత్రికరణ వల్ల ఉన్న కాస్త పనులు కరువయ్యాయని ఆయన పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000/- లు జీవన భృతి ఇస్తానని ఇప్పటికి ఇవ్వలేదు అన్నారు. వ్యవసాయ కార్మికులకు స్పష్టమైన ప్రణాళిక కోసం, ఐడి కార్డులు, 12000/- వేల, జీవనభృతి ఇవ్వాలి డిమాండ్ చేశారు. నవంబర్ 20 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాపితంగా వ్యవసాయ కార్మికులతో గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలని, డిశంబర్ 02న, కరెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ ధర్నా కార్యక్రమం లోఅఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మల గంగాధర్, నాయకులు పుట్టి నాగన్న, మండల అధ్యక్షులు ఒడ్డన్న, మండల కార్యదర్శి షేక్ నసీర్, నాయకులు పోశెట్టి, పెద్దులు, గంగాధర్,మక్కన్న, సాయిలు, గోపాల్, సాయిలు, హమీద్,లక్ష్మణ్, రవి, నిరుపేద మహిళలు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

### - దీక్ష దివస్ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు ఫరూక్

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

కేసిఆర్ చేపట్టిన దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం సాదించుకోవడం జరిగిందని మాజీ ఎమ్మెల్సీ, దీక్షా దివస్ జిల్లా ఇన్చార్జి ఫారూక్ హుస్సేన్ స్పష్టం చేశారు. కెసిఆర్ అన్ని రాజకీయ పార్టీల మద్దతు పొందారని ఆయన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం చేపట్టారు. ఈ %ఖుఅం%3ఆయన మాట్లాడాతూ ఉద్యమ సమయంలో కేసీఆర్ అన్ని పార్టీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లారన్నారు. కెసిఆర్ అనేక అపవాదాలు మోపారని, అమ్ముడు పోతారంటూ %ఎబం%3 ఆరోపణలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఆరోపణలను అదిగమించి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమం నడిపించారని వెల్లడించారు. రాబోయే కాలంలో బిఆర్ ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తుందని ఫరూక్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ను ఖతం చేయడం ఎవరితరం కాదని స్పష్టం చేశారు. మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రతిసారి బీఆర్ఎస్ పార్టీ ఖతం అవుతుందంటూ మాట్లాడుతున్నాడని, తమ



పార్టీని ఖతం చేయడం ఎవరి వల్ల కాదన్నారు. రాష్ట్రంలో ఏ సీఎం పడని తిట్లు రేవంత్ రెడ్డి పడుతున్నారన్నారని ఆయన ఎద్దేవా చేశారు. దీక్షా దివస్ ను దృష్టిలో పెట్టుకొని కావాలని జిల్లాలో మంత్రుల పర్యటన చేపట్టారని విమర్శించారు. 2027లో ఖచ్చితంగా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ప్రశాంత్ రెడ్డి అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బీగాల గణేష్ గుప్తా మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఛైర్మన్ విఠల్ రావు, పార్టీ బోధన్ ఇన్చార్జి అయేషా ఫాతిమా, ఎస్ఏ అలీం, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య నాగిరెడ్డిపేట్**



కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి చేసుకోవడంతోపాటు, రైతులకు సన్న వడ్లకు 500 రూపాయలు అందజేస్తున్న సందర్భంగా శుక్రవారం మండలంలోని తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసిసొసైటీ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. సన్నవడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు నాగిరెడ్డిపేట్ మండల రైతుల కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,మహిళా నాయకురాలు అరుణ,గ్రామ అధ్యక్షులు దేవకుమార్,హైమద్, నాయకులు సంజీవులు, జైపాల్ రెడ్డి,కిష్టాపూర్,వేముల సంగయ్య, షాహిద్,సోఫీ,సాయిలు, సురేందర్ గౌడ్,రవి గౌడ్, గులాం హుస్సేన్, హనుమంత్ రెడ్డి,పర్వత్ రావు,సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీలు నిర్వహించడం అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

జిల్లాలో యోగా పోటీలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక యోగా భవన్ లో 68వ ఎస్.జి.ఎఫ్. రాష్ట్రస్థాయి యోగాసన చాంపియన్ షిప్ పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి 10 జిల్లాల్లోని 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు యోగా పోటీలు నిర్వహించడం అభినందీయమన్నారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని అన్నారు. యోగా వలన శారీరకంగా, మానసికంగా వృద్ధి చెందుతారని అన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. రెండు రోజులపాటు జరిగే పోటీల్లో పాల్గొంటున్న బాల బాలికలకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ప్రభుత్వం క్రీడలపై దృష్టి సారించిందనీ, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా విద్య శాఖాధికారి, ఎస్. జి.ఎఫ్. అధ్యక్షులు రాజు మాట్లాడుతూ,ఈ యోగా పోటీల్లో అన్ని ఉమ్మడి జిల్లాల్లో నుండి 140 మంది బాల బాలికలు పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారికి వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పరిశీలకులు సతీష్, పుష్పలీల, వివిధ సంఘాల నాయకులు, ఎస్. జి.ఎఫ్. కార్యవర్గ సభ్యులు, పి.ఈ.టీ.లు, కోచ్ మేనేజర్లు, పోటీల్లో పాల్గొనే బాల బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బంద్ విజయవంతం చేయాలి

### - ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్లకు నిరసనగా శనివారం రాష్టంలో పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడారు. ఫుడ్ పాయిజన్ తో కొమురంభీం జిల్లాలో ఒక విద్యార్థిని మరణించిందని, ఇందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలో భాగంగానే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు. వెంటనే నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందేట్లు చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మణికంఠ పాల్గొన్నారు.

## పాఠశాలలు, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య రెంజల్ :**



మండలంలోని పాఠశాలలు మరియు పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించినట్లు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కునేపల్లి, బాగేపల్లి, సాటాపూర్, కిషన్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోగల పాఠశాలలను మరియు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందిస్తున్న విద్య బోధన తీరు పై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా పాఠశాలలో పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను కూడా పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట సూపర్డెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ ఆలీ, శ్రీకాంత్, శివ కృష్ణ, సాయిబాబా, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కృష్ణ మందిరం నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, గాంధారి**



గాంధారి మండలంలోని చిన్న పొతంగల్ గ్రామంలో కృష్ణ మంది రం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. శుక్రవారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గ్రామంలో నూతనంగా నిర్మించే కృష్ణ మందిరం స్థలంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మందిరం నిర్మాణానికి తన వంతు సహాయం అందిస్తానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఏఎంసి చైర్మన్ పరమేశ్వర్,మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు తూర్పు రాజులు, కామెల్లి బాలరాజ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో దీక్ష దివస్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దీక్ష దివస్ కార్యక్రమానికి ఇంచార్జ్ గా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వచ్చారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జాజల సురేందర్, బారాస పార్టీ జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దిన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు ధాఫెదర్ శోభ - రాజు, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల, కార్యకర్తల సమక్షంలో దీక్ష దివస్ కార్యక్రమం అంగరంగ వైభవంగా సభ నిర్వహించారు. దీక్ష దివస్ సమావేశానికి ముందుగా బయలుదేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గంప గోవర్ధన్, జాజల సురేందర్, యంకె ముజిబోద్దిన్, ధాఫెదర్ శోభ- రాజు నాయకులు కార్యకర్తలు ర్యాలీ గా వచ్చి ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కెసిఆర్ అప్పటి కేంద్ర ప్రభుత్వం, సీమాంధ్రులతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం గురించి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.